రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం : కె. రామాచారి

గానం :

# 49. వేడుకొందు శ్రీరాముని

ప॥ వేడుకొందు శ్రీరాముని - వేదనలను తీర్చమని

పదములంటి ప్రార్థింతును - శ్రీపదమును చేర్చమని

రామ విభుని కన్న వేరు

దిక్కెవ్వరు లేరని తలచి నిదుర మేల్కొని ॥వేడుకొందు॥

చ॥1 కోరుకొందు రఘురాముని - సుగుణములే కురవాలని

ధారలంది ధరణీ జన - హృదయములే పండాలని ॥వేడుకొందు॥

చ॥2 ఏరుకొందు క్షణములనెడు - పూలు దండ కట్టాలని

దండ వేతు దాశరథికి - తలపు పరిమళించాలని ॥వేడుకొందు॥

చ॥3 ఆలకింతు రామాయణ - మాత్మ విమలమవ్వాలని

ఆలపింతు రామ చరిత - బ్రతుకు ధన్యమవ్వాలని ॥వేడుకొందు॥